క్లుప్తంగా

కల్వర్టుకు మరమ్మతులు



మంగపేట: మండల కేంద్రం పరిధిలోని గంపోనిగూడెం సమీపంలోని గిరిజన పెట్రోల్ బంక్ వద్ద ప్రధాన రోడ్డు కొతకు గురై ప్రమాదకరంగా మారింది. దీంతో ఈనెల 28న 'ప్రమాదకరంగా రహదారులు' అనే శీర్షికన 'సాక్షి'లో ప్రచురితమైంది. దీంతో ఆర్అండ్బీ అధికారులు స్పందించి కొతకు గురైన రోడ్డుకు ఇసుక బస్తాలు వేసి మంగళవారం తాత్కాలిక మరమ్మతులు ప్రారంభించారు.

సాక్షి ఎఫెక్ట్..

సన్మానం



వాజేడు: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు ఉపన్యాసకుడు, రచయిత, డాక్టర్ అమ్మిన శ్రీనివాసరాజు అమరవాది బాలసాహిత్య పురస్కారాన్ని హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో అందుకున్నాడు. దీంతో ఆయనను మంగళవారం కళాశాలలో సన్మానించారు. ప్రిన్సిపాల్ విజయకుమార్, ఉపన్యాసకులు సీనయ్య, అవంతి, నర్సింగరావు, ఆదిలక్ష్మి, రాజు, కుమార స్వామి, రాజు, రాజ్ కుమార్, కాంతయ్య, కృష్ణవేణి, వెంకటరామ కృష్ణ, సోమయ్య ఉన్నారు.

ఏటీసీలో చేరాలి



ప్రచారం చేస్తున్న కళాశాల సిబ్బంది

వాజేడు: కొత్తగా ఏర్పాటు చేసిన ఏటీసీలో చేరాలని కోరుతూ ఐటీఐ కళాశాల పిన్సిపాల్ శేఖర్ ఆధ్వర్యంలో సిబ్బంది మంగళవారం ప్రచారం నిర్వహించారు. గోడలకు వాల్ పోస్టర్లను అతికించారు. వాజేడు ఐటీఐలో కొత్తగా ఆరు గ్రూపులను ఏర్పాటు చేశారని పదో తరగతి పాసైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

అదనపు బాధ్యతలు తొలగించాలి

ములుగు రూరల్: అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏఎస్డబ్ల్యూ లక్ష్మణ్నాయక్కు ఇన్చార్జ్ ఎస్సీ వెల్ఫేర్ అధికారిగా అదనపు బాధ్యతల నుంచి తొలగించాలని దళిత సంఘం నాయకుడు రవి అన్నారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ టీఎస్ దివాకరకు ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఫిర్యాదు చేశారు. హాస్టల్ వార్డెన్ల నుంచి పర్సంటేజీలు తీసుకుంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న లక్ష్మణ్నాయక్పై విచారణ నిర్వహించి అదనపు బాధ్యతల నుంచి తొలగించాలని కోరారు.

సీఐని కలిసిన నాయకులు



సీఐని సన్మానిస్తున్న నాయకులు

గోవిందరావుపేట: పస్రా సీగా బాధ్యతలు తీసుకున్న పత్తిపల్లి దయాకర్ను మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సన్మానించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహనాయక్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు, స్వరూప, రాంచందర్, సమ్మయ్య, రవీందర్, పృథ్వీరాజ్, గట్టయ్య, మధు, శ్రీనివాసచారి, రాజ్యాలు, హనుమంతరావు, రాణి, రాజేందర్, మోహన్ ఉన్నారు.

వెంకటాపురం(కె)లో..

వెంకటాపురం(కె): వెంకటాపురం నూతన సీఐగా బాధ్యతలను చేపట్టిన ముత్యం రమేశ్ను మంగళవారం వాడబలిజ సేవా సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్రా దామోదర్, అధికార ప్రతినిధి తోట మలికార్జునరావు శాలువా కప్పి సన్మానించారు. నాయకులు రమణయ్య, సూరిబాబు, నాగేశ్వరావు, ముత్యాల రావు, రమేశ్, తదితరులు ఉన్నారు.

కూలర్ అందజేత

మంగపేట: మండలంలోని కొత్తమల్లూరుకు చెందిన మాటూరి కోటేశ్వర్రావు కూతురు వర్షితపై ప్రమాదవశాత్తు ఉడుకుతున్న అన్నం గిన్నె ఒంటిపై పడడంతో తీవ్రంగా గాయపడింది. దీంతో బాలికకు మంగపేట ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ తోట రమేశ్, బీఆర్ఎస్ జిల్లా యూత్ నాయకుడు బాడిష నాగరమేశ్ మంగళవారం కూలర్ను అందజేశారు.

ముమ్మరంగా వరినాట్లు



దుంపెల్లిగూడెంలో నాటు వేస్తున్న మహిళా కూలీలు



పొలాన్ని ట్రాక్టర్తో దమ్ము చేస్తున్న రైతు

- వర్షాలతో ఊపందుకున్న సాగు
- కూలీలకు పెరిగిన డిమాండ్

గోవిందరావుపేట: వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మండలంలోని రైతులు ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నారు. సీజన్ ఆరంభం నుంచి నెల రోజులకు పైగా వర్షాలు సక్రమంగా లేక నారుమళ్లు ఎండిపోయే దశకు చేరుకున్నాయి. ప్రస్తుతం కురిసిన వర్షాలకు మండలంలోని గుండ్ల వాగు ఇప్పటికే మత్తడి పడింది. లక్నవరం చెరువులోకి మంగళవారం ఉదయం నాటికి 28 అడుగుల నీరు వచ్చి చేరింది. గ్రామాలల్లోని చెరువులు జలకళ సంతరించుకున్నాయి. దీంతో మండలంలో ఇప్పటి వరకు దాదాపు మూడు వేల ఎకరాల్లో నాట్లు వేశారు. కాగా, మొత్తం 18 వేల ఎకరాల్లో సాగు అవుతుందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.

దొరకని కూలీలు..

ఎక్కడ చూసిన గ్రామాల్లో వ్యవసాయ కూలీలు రైతులు పొలం పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో కూలీలకు డిమాండ్ పెరిగింది. మహిళలకు రోజుకు రూ.450 ఉన్న కూలి ప్రస్తుతం రూ.600 కూడా ఇచ్చి తీసుకెళ్తున్నారు. అయిన కూడా కూలీలు దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. దీంతో ఇతర గ్రామాల నుంచి వరినాట్లు వేసేందుకు కూలీలను రైతులు ఆటోల్లో, ఇతర ప్రైవేట్ వాహనాల్లో తీసుకు వస్తున్నారు. దీంతో కూలితో పాటు ప్రయాణ ఖర్చులు భరించాల్సి వస్తుండటంతో సాగు ఖర్చులు మరింత పెరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏడు ఎకరాలు వేశాను..



ఈ సారి ప్రారంభంలో కాలం భయపెట్టింది. వారం రోజుల కిందిదాక ఎండలు దంచికొట్టాయి. నారుమళ్లు కూడా ఎండిపోయే దశకు వచ్చాయి. ఇటీవల కురిసిన వర్షానికి ఏడు ఎకరాలు నాటు పెట్టాను. రైతులందరూ ఒకటే సారి నాట్లు వేస్తుండడం వల్ల కూలీలు దొరకడం లేదు.

– దేవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రైతు, దుంపెల్లిగూడెం

వెదజల్లే పద్ధతితో మేలు



రైతులకు వెదజల్లే పద్ధతితో ఎంతో మేలు కలుగుతుంది. ఖర్చు ఆదా అవడంతోపాటు దిగుబడి కూడా ఎక్కువగా వస్తుంది. ఆలస్యమైందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఒకవేళ నారు ముదిరితే కొనలు తుంచాలి. మండలంలో అంచనాలకు తగ్గట్టుగానే వరి సాగయ్యే అవకాశం ఉంది. యూరియా కొరత కూడా లేదు. ఇప్పటికే తొమ్మిది వందల టన్నుల యూరియా దిగుమతి అయింది. మరో 2 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంటలకు అనుకూలంగా దిగుమతి అవుతునే ఉంటుంది. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

– జితేందర్ రెడ్డి, ఎంఏఓ, గోవిందరావుపేట

వ్యక్తిగత శుభ్రతతో ఆరోగ్యం



వాజేడు: పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి మహేందర్

- డాక్టర్ స్నేహారెడ్డి

కన్నాయిగూడెం : విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతను పాటించడంతో ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ స్నేహారెడ్డి తెలిపారు. మండలంలోని కేజీబీవీలో మంగళవారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పాఠశాలలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న విద్యార్థులకు పరీక్షలు చేసి మందులు అందజేశారు. హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వాజేడు: మండల పరిధిలోని గణపురంలో వాజేడు వైద్యాధికారి కొమరం మహేందర్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. రోగులను పరీక్షించి మందులను అందించడంతో పాటు గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రత్యేకంగా జ్వరాలతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమూనాలను సేకరించారు. ఆయన వెంట హెల్త్ సూపర్ వైజర్ కోటిరెడ్డి, వైద్య సిబ్బంది, ఆశవర్కర్ తదితరులు ఉన్నారు.



కన్నాయిగూడెం: పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ధర్నాను విజయవంతం చేయాలి



గోవిందరావుపేట: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు



ఎస్ఎస్తాడ్వాయిలో..

ఎస్ఎస్తాడ్వాయి: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంలో ఆగస్టు 1న నిర్వహించనున్న ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని యూటీఎఫ్ నాయకులు రేగ నరేందర్కుమార్, సూతారి పాపారావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కాటాపూర్ జెడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయులు ధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల నుంచి పీఆర్సీ అమలు చేయడం లేదన్నారు. పీఆర్సీతోపాటు పెండింగ్లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీజీ హెచ్ఎం రేవతి, కాటాపూర్ హెచ్ఎం సుధాకర్, ఉపాధ్యాయులు ప్రభాకర్, గోపాల్, లక్ష్మి, సునీత, పద్మ, జయపాల్, మోహన్, రాజేష్,సమ్మయ్య పాల్గొన్నారు.

గోవిందరావుపేట: ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 1న నిర్వహిస్తున్న ధర్నను విజయవంతం చేయాలని యూఎస్పీసీ జిల్లా నాయకుడు చాప బాబు దొర పిలుపునిచ్చాడు. ఈమేరకు మంగళవారం చల్వాయిలోని మోడల్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యూనియన్ నాయకులు వాసుదేవరెడ్డి, హట్కర్ సమ్మయ్యలతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటలక్ష్మి, రాంకుమార్, రఘురాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సక్రమంగా నిర్వహించాలి

- మండల విద్యాశాఖ అధికారి తిరుపతి



మాట్లాడుతున్న ఎంఈఓ తిరుపతి

ములుగు రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలను సక్రమంగా నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి పేర్కొన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో గ్రంథాలయాలను వినియోగించుకొని విద్యార్థులు పఠన శక్తి, అవగాహన సామర్థ్యాలను పెంపొందించి ఎఫ్ఎల్ఎన్ విజయవంతం చేయాలని సూచించారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలను కృత్యాల ఆధారంగా బోధించాలని సూచించారు. ప్రాథమికోన్నత స్థాయిలో ప్యానల్బోర్డులను సద్వినియోగం చేసుకొని బోధన, అభ్యసన ప్రక్రియలను కొనసాగించాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు క్యాతం రాజేందర్, రిసోర్స్ పర్సన్లు అశోక్, సంపత్, స్కూల్ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్లు చల్లా భాస్కర్రెడ్డి, సతీష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొండాయి ప్రజలు అధైర్యపడొద్దు



మాట్లాడుతున్న నాయకులు

ఏటూరునాగారం: కొండాయిలోని ముంపు ప్రాంతాల ప్రజలు అధైర్య పడొద్దని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. మంగళవారం మండలంలోని కొండాయి ముంపు ప్రాంతాల్లోని ప్రజలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం కలిసి మాట్లాడారు. మంత్రి సీతక్క ద్వారా అందరికి ఇళ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని హామీ ఇచ్చారు. కొండాయి గ్రామస్తులు ఎక్కడ ఇళ్లు నిర్మించుకుంటారనేది పూర్తిగా తెలుసుకొని అక్కడ సర్వే చేయించి 15 ఎకరాల భూమిని కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖలీల్, ఎల్లయ్య, గౌస్, వినయ్, వంగపండ్ల రవి, మహేష్, రవీందర్, అనిల్ అన్వర్, నాగరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్సీలో టీబీ ముక్త్భారత్



ముక్త్భారత్ కార్యక్రమంలో ప్రజలు

మంగపేట: మండలంలోని చుంచుపల్లి పీహెచ్సీలో వైద్యాధికారి యమున ఆధ్వర్యంలో టీబీ ముక్త్భారత్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్సీ పరిధిలోని పలు గ్రామాల్లో వారం రోజులకు పైగా దగ్గు, తెమడ, దమ్ము, జ్వరంతో బాధపడుతూ క్షయవ్యాధి లక్షణాలు కలిగిన వారికి తెమడ పరీక్షలు నిర్వహించారు. 15 మందిని ఛాతి ఎక్స్రే కోసం ఏటూరు నాగారం ఏరియా ఆస్పత్రికి తీసుకువెళ్లినట్లు వైద్యాధికారి యమున తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్వీ పద్మ, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో ప్రభుత్వ పాఠశాలలు

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

గణపురం : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు గాంధీనగర్లోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ వల్ల 1000 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికాగా, 100 మందికి పైగా మృతిచెందినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రెండ్రోజుల క్రితం నాగర్కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ గురుకుల పాఠశాలలో 150 మంది విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో గణపురం మండలంలోని పాఠశాలలను సందర్శించడం జరిగిందని పేర్కొన్నారు. స్థానిక మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయని, 380మంది విద్యార్థులు ఉంటే అందులో 220 మంది బాలికలు ఉన్నట్లు వారికి కేవలం ఆరు మరుగుదొడ్లు ఉన్నాయని తెలిపారు. గాంధీనగర్ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ప్రహరీ లేదని, అదనపు తరగతి గదులు అవసరం ఉన్నాయని, ఆడుకోవడానికి క్రీడా ప్రాంగణం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గతంలో 24 గంటల వైద్యసేవలు ఉండేవని, ఇప్పుడు 12గంటల వైద్యసేవలు అందించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని లేకపోతే తమకు అవకాశం కల్పిస్తే జీఎంఆర్ ట్రస్టు నుంచి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, నాయకులు మోతె కర్ణాకర్ రెడ్డి, పొలసాని లక్ష్మీనరసింహ రావు, పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రత్యేక పూజలు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. అయ్యప్పస్వామి జన్మ నక్షత్రం (ఉత్తర నక్షత్ర) పర్వదినాన్ని పురస్కరించుకొని అభిషేకాలను, పడి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. అయ్యప్పస్వామి మాలధారులు, ఆలయ నిర్వాహకులు ఆలయంలో పూజలు చేసి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గౌరిశంకర్, అల్లి శ్రీనివాస్, గోపి, నాగరాజు, రవి, దుర్గారావు పాల్గొన్నారు.

మొక్కలను రక్షించుకోవాలి



మొక్క నాటుతున్న అధికారులు

వాజేడు: నాటిన మొక్కలను ప్రతి ఒక్కరూ రక్షించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మంగళవారం సీఆర్పీఎఫ్ పోలీసులుతో కలిసి మొక్కలను ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలను సంరక్షణతోనే మానవవాళి మనుగడ సాధ్యమన్నారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

లారీ బ్యాటరీల అపహరణ?

ములుగు రూరల్ : రోడ్డు పక్కన నిలిపి ఉన్న లారీల బ్యాటరీలు అపహరిస్తూ యువకులు పట్టుబడిన సంఘటన మల్లంపల్లి మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మల్లంపల్లికి చెందిన జగన్రెడ్డి తన లారీని రోడ్డు పక్కన నిలిపాడు. కాగా గుర్తు తెలియని ఇద్దరు యువకులు ద్విచక్రవాహనంపై వచ్చి లారీ బ్యాటరీని అపహరిస్తున్న క్రమంలో గ్రామస్తులు, లారీ యజమాని వారిని పట్టుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించి ఇరువురిని అప్పగించారు. పట్టుబడిన వారిలో ఒకరు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాగా మరొకరు ములుగు జిల్లాకు చెందిన వారుగా గ్రామస్తులు తెలిపారు. సదరు యువకుల పూర్తి వివరాలు, బ్యాటరీల దొంతనాలకు వచ్చారా లేదా అనుమానంతో పట్టుకున్నారనే విషయం పోలీసుల విచారణలో తెలనుంది.

వన్యప్రాణుల రక్షణ అందరి బాధ్యత

కాటారం : వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని, వాటికి ఎలాంటి హాని కలగకుండా చూసుకోవాలని కాటారం డిప్యూటీ రేంజర్ సురేందర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా కాటారం రేంజ్ పరిధిలోని కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వనమహోత్సవం, పులుల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అటవీశాఖ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో పూల, పండ్ల మొక్కలు నాటారు. వన్యప్రాణుల పెద్ద ఎత్తున జీవించాలంటే అడవులను విరివిగా పెంచాలని అటవీశాఖ అధికారులు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు



అవగాహన కల్పిస్తున్న ఏఈఓ మహేష్

మంగపేట: ప్రకృతి వ్యవసాయంతో భూసారాన్ని పరిరక్షిస్తూ భావితరాలకు ఆరోగ్యవంతమైన జీవనాన్ని అందిచాలని వెలుగు రేఖ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్జీఓ) సీఈఓ రజిత, ఏఈఓ మహేశ్ అన్నారు. మండలంలోని నిమ్మగూడెం, నర్సాయిగూడెం, కొత్తూరుమొట్లగూడెం గ్రామాల్లోని రైతులకు ప్రకృతి వ్యవసాయంపై వెలుగు రేఖ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గిస్తూ అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో భావన, గాయత్రి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



భూపాలపల్లి అర్బన్: అథ్లెటిక్ పోటీలను ప్రారంభిస్తున్న సత్యనారాయణరావు

భూపాలపల్లి అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కోరారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని అబేండ్కర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. జిల్లా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో సైతం రాణించాలన్నారు. కాగా, అండర్ 8 నుంచి 20 సంవత్సరాల వరకు బాలబాలికలు, మహిళలు, పురుషులకు రన్నింగ్, లాంగ్ జంప్, జావలిన్ త్రో, షాట్ పుట్ క్రీడల్లో పాల్గొనడానికి జిల్లా నలుమూలల నుంచి 450 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు పంతకాని సమ్మయ్య, పూతల సమ్మయ్య, స్టేడియం కోచ్ రఘువీర్, అసోసియేషన్ నాయకులు శ్రీనివాస్, అజయ్, సాంబమూర్తి, పూర్ణిమ, శ్రీనివాస్, సృజనలు పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యం

చిట్యాల: ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని కైలాపూర్ శివారు శాంతినగర్లో నూతనంగా ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఏనాడు విద్యార్థులను పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవిసత్యం, ఎంపీడీఓ జయశ్రీ, ఎంఈఓ కొడెపాక రఘుపతి, టేకుమట్ల మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా , నాయకులు మధువంశీకృష్ణ, కుమార్, దొడ్డి కిష్టయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

రేగొండ: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి సునీల్కుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని మహాత్మజ్యోతి బాపూలే బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదిని, నిత్యావసర సరుకులను, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వంటగది, మరుగుదొడ్లు, స్నానపు గదులను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న వసతులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

పొగాకు నివారణపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

గోవిందరావుపేట: మండలంలోని చల్వాయి మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు మంగళవారం పొగాకు నివారణపై ప్రిన్సిపాల్ గుండు కుమార్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి చల్వాయి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి పొగాకు వలన కలిగే నష్టాలను వివరించారు.